క్లుప్తంగా

జాతరకు ఆహ్వానం


ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న సంఘం సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో జరిగే మల్లన్న జాతర ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యే సునీతారెడ్డిని గోకుల్ యాదవ సంఘం సభ్యులు గురువారం ఆహ్వానించారు. ఈ నెల 9నుంచి 12వ వరకు గ్రామ జాతర ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోల నవీన్, యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేశం, లక్ష్మన్, కొమురయ్య, రామక్రిష్ణ, క్రిష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

చేగుంట(తూప్రాన్): బీఆర్ఎస్‌కు చెందిన కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ రమేశ్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రబాత్‌రావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు యుగంధర్‌రావు, వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ వెంగళ్‌రావు, నాయకులు విజయ్‌పాల్‌రెడ్డి, పరంజ్యోతి, రాజుగౌడ్, శ్రీకాంత్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

భవనం పూర్తి.. తీరనున్న ఇబ్బందులు


పూర్తయిన అదనపు గదులు

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు తీరనున్నాయి. పాఠశాలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియానికి సంబంధించి 455 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి సరిపడా తరగతి గదులు లేక బోధనకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పీఎంశ్రీ ద్వారా రూ.40 లక్షల నిధులు మంజూరు కావడంతో భవన నిర్మాణ పనులు దక్కించుకున్న గుత్తేదారు పనులు వేగవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం మొదటి అంతస్తులో నాలుగు గదుల నిర్మాణ పనులు పూర్తి కావడంతో విద్యార్థుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇందులో ఒక గది సైన్స్‌ల్యాబ్, మూడు గదుల్లో బోధన తరగతులు నిర్వహించేందుకు కేటాయించారు. అదనపు గదులను త్వరలో ప్రారంభించేందుకు విద్యాశాఖ అనుమతితో ఏర్పాట్లు చేస్తున్నట్లు హెచ్‌ఎం బాలచంద్రం తెలిపారు.

చిట్కుల్‌లో ఉచిత వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు వైద్యుడు నివాస్ చెప్పారు. కూకట్‌పల్లిలోని హోలిస్టిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి మందులు అందజేశామన్నారు. అత్యవసర రోగులు ఆసుపత్రికి రావాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, వీరానాయక్, జయరాజ్, ఐశ్వర్య, కీర్తన, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈసారి ఎస్సీలకు కేటాయించాలి

డీపీవోకు లింగారెడ్డిపేట్ గ్రామస్తుల వినతి


డీపీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గానికి సర్పంచ్ పదవికి రిజర్వేషన్ కేటాయించలేదని, ఈసారి తమ సామాజికవర్గానికే కేటాయించాలని మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట్‌కు చెందిన అంబేడ్కర్‌సంఘం నాయకులు డీపీవోకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం డీపీవోను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లింగారెడ్డిపేట్ గ్రామపంచాయతీగా ఏర్పడి ఇప్పటికి 45 ఏళ్లు అయిందన్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీ రిజర్వేషన్ ఎస్సీలకు కేటాయించలేదని, ఈసారైనా ఎస్సీలకు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

మోక్షమెప్పుడో?


రంగంపేటలో అందుబాటులోకి రాని భవనం

అందుబాటులోకి రాని మత్స్యశాఖ కమ్యూనిటీ భవనాలు

2016లో పనులు ప్రారంభం

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేస్తుంది. చెరువుల్లో కుంటల్లో పెరిగిన చేపలను మార్కెట్‌కు తరలించేందుకు సబ్సిడీపై వాహనాలు అందజేస్తుంది. అయితే మత్స్యకారుల స్థితిగతులను చర్చించుకునేందుకు అవసరమైన సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం మత్స్య సహకార కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేపట్టింటి. తొమ్మిదేళ్లు దగ్గరపడుతున్న వాటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాకపోయింది.

కొల్చారం మండలంలో మత్స్యకార కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం మూడు గ్రామాలను ఎంపిక చేసింది. ఒక్కో భవనానికి ఎన్డీఎఫ్ నిధులు రూ. 10 లక్షలు మంజూరు చేసింది. రంగంపేట, సంగాయిపేట, అంసాన్‌పల్లి గ్రామాల్లో 2016 జనవరిలో పనులు ప్రారంభించారు. వీటిలో సంగాయిపేట భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి ఎనిమిదేళ్లు అవుతుంది. అయినా అందుబాటులోకి తీసుకురాలేదు. ఇక రంగంపేటలో భవన నిర్మాణం చేపట్టినా రంగులు, విద్యుత్ సౌకర్యం, ఇతర పనులు చేపట్టక మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశారు. అంసాన్‌పల్లి భవనానికి గోడల నిర్మాణం చేపట్టి వదిలేశారు. దీంతో తాత్కాలికంగా అక్కడి మత్స్యకారులే డోర్లు బిగించి అరకొర వసతుల మధ్య నేలపైనే సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. అసంపూర్తి దశలో ఉన్న భవనాలపై సంబంధిత శాఖ అధికారులతో పాటు భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నిస్తే.. అప్పట్లో కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో నిర్మాణాలకు సరిపోకపోవడం, అదనపు నిధుల కోసం సంబంధిత శాఖకు నివేదికలు పంపించామని చెబుతున్నారు. మత్స్య సహకార కమ్యూనిటీ భవనాలను పూర్తి చేయడంతో పాటు వాటిని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన నిధులను విడుదల చేసి భవనాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి. ఇలాగే భవనాలు నిరుపయోగంగా ఉంటే గోడలు బీటలు భారీ త్వరలోనే అవి కాస్త దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి.

తిరుమల స్వామికి చక్రస్నానం


చల్మెడలో తిరుమల స్వామిని చక్రస్నానం చేయిస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ తిరుమల నాథ బ్రహ్మోత్సవాలు గురువారం ముగియడంతో స్వామి వారికి చక్రస్నానం నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో నిత్యాహోమం, పూర్ణాహుతి, శతఘటాభిషేకం చక్రతీర్థ, నైవేద్యం, హారతి, తీర్థప్రసాద గోష్ఠి, ద్వాదశ రాధన, ఏకాంతసేవ, పండిత సన్మానం, సమాప్తి వంటి పూజలు నిర్వహించారు. అలాగే తిరుమల బ్రహ్మోత్సవాలల్లో సహకరించిన పండితులకు, సేవకులను ఆలయ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు ఎల్లాగౌడ్, రాజయ్య, రమేష్ తదితరులు సన్మానించారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన


చిలప్‌చెడ్(నర్సాపూర్): అవగాహన కల్పిస్తున్న సునీత

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుని మరింత అభివృద్ధి చెందాలని జీవన నైపుణ్యాల శిక్షకురాలు కొర్రపాటి సునీత పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అలవాట్లు పుట్టుకతో రావని మనం మంచి అలవాట్లను నేర్చుకోవాలని చెప్పారు. చదువు, క్రమశిక్షణతోనే జీవితం ఉన్నతంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు, హెచ్‌ఎం పద్మజ, జగన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలని లైఫ్ స్కిల్ ట్రైనర్ సునీత అన్నారు. గురువారం చిలప్‌చెడ్ రైతువేదికలో మండలంలోని వివిధ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రద్ధ, పట్టుదల, మంచి అలవాట్లతో లక్ష్యం చేరవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ విఠల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి


మొక్కలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

అల్లాదుర్గం(మెదక్): 'నా చెట్టు నా బాధ్యత' కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఏపీఓ నాగరాజు తెలిపారు. గురువారం మహిళా సంఘం సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. మండలంలో 4,800 మంది మహిళా సంఘం సభ్యులు ఉండగా.. ఒక్కో సభ్యురాలికి ఒక చెట్టు చొప్పున ఇంటి ఆవరణలో, లేక పొలాల గట్లపైన నాటాలని తెలిపారు.

బీజేపీని బలోపేతం చేయాలి


బీజేపీ జిల్లా అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని నూతనంగా నియమితులైన పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దశంకరంపేట మండల పార్టీ అధ్యక్షుడు కోణం విఠల్‌తో పాటు పలువురు నాయకులు జిల్లా అధ్యక్షుడిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశ్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రావణ్, కృష్ణ తదితరులున్నారు.

39 క్వింటాళ్ల బియ్యం పట్టివేత


తనిఖీ చేస్తున్న అధికారులు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం నార్సింగిలోని ఓ రేకుల షెడ్డులో అక్రమంగా నిల్వ ఉంచిన 39 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. ఉచిత బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు.. అధికారులు దాడి చేయగా.. బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు తేల్చారు. బియాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతన వెతలు

- మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు
- రెండు రోజుల్లో అకౌంట్లలోకి నగదు: ఎంపీడీవో


కాళ్లకల్‌లో పంచాయతీ కార్మికుల నిరసన

మనోహరాబాద్ (తూప్రాన్): కాళ్లకల్ మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు విధులు నిలిపి నిరసనకు దిగారు. మూడు నెలలుగా వీరికి వేతనాలు రాకపోవడంతో పూటగడవక తీవ్ర ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ అయిన కాళ్లకల్‌లో 29 మంది పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో 20 మందికి నెలకు వేతనం రూ 9,500 చొప్పున, మిగతా వారికి రూ.5,500 చొప్పున మొత్తం చెల్లిస్తున్నారు. అయితే మూడు నెలలుగా వీరికి ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడంతో కార్మికులు విషయాన్ని పంచాయతీ అధికారులు, ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ వేతనాల చెల్లింపులో ఎలాంటి మార్పు లేకపోవడంతో చివరకు పనులు మాని నిరసనలకు దిగారు. ఇలా జీతాలు రాకుండా ఉంటే పూట గడిచేదెలా? తమ కుటుంబాలను ఎలా పోషించుకునేదెలా అని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తమకు వేతనాలు అందించాలని కోరుతున్నారు. వేతనాలు చెల్లించే వరకూ విధులు నిర్వహించేది లేదని చెబుతున్నారు. దీంతో కాళ్లకల్‌లో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి.

వేతనాలు రాకుంటే పూట గడిచేదెలా?



మురుగులో, చెత్తా చెదారంలో నానా తంటాలు పడుతూ కష్టించి పనిచేస్తే తమకు ప్రతీనెల వేతనం ఇవ్వకుంటే ఎలా బతికేది? కుటుంబపోషణ ఇబ్బందిగా ఉంటోంది. పిల్లలను ఎలా చదివించుకోవాలి. వేతనాలు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

నర్సింహ్మా, కాళ్లకల్ గ్రామ పంచాయతీ కార్మికుడు

రెండు రోజుల్లో జమవుతాయి



ప్రతీ గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతీనెల 10వ తేదీ లోపు వారి అకౌంట్లలో నేరుగా జీతాలు పడేలా ప్రభు త్వం చర్యలు చేపట్టింది. అయితే కాళ్లకల్ గ్రామ పంచా యతీ సిబ్బందికి వేతనాలు అందలేదు. వారి రెండు నెలల వేతనాలకు సంబంధించిన చెక్కులను ఎస్టీవోలో నెల క్రితమే జమచేశాం. సాంకేతిక కారణాల వల్ల వారి వేతనాలు పడలేదు. రెండు రోజుల్లో వారి అకౌంట్లలో జమవుతాయి.

-ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, మనోహరాబాద్

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

వెల్దుర్తి(తూప్రాన్): హల్దీవాగు నుంచి అక్రమ ఇసుక రవాణ చేస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం తహసీల్దార్ కృష్ణ పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వాగుకు సమీపంలో నిల్వ చేసిన సుమారు ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను కూడా సీజ్ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా హల్దీవాగు నుంచి ఎవరైనా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్‌రూరల్: మైనార్టీ బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని టీఎంఆర్ఈఐఎస్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి సుధారాణి, మైనార్టీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమానులు పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ కమర్షియల్ షెడ్డులు, పెట్రోల్ బంక్‌లు, గోదాములతో పాటు ఇంటి నంబర్లు లేకుండా ఉన్న వాటిని గుర్తించి పది రోజుల్లోగా అనుమతులు తీసుకోవాలని సూచించామన్నారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారు వెంటనే లైసెన్సులు పొందాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు తాళం వేసిన గ్రామస్తులు

- ఉపాధ్యాయులను నియమించాలి
- ఎంఈఓ మాధవరెడ్డికి వినతి


పాఠశాలకు తాళం వేసి గ్రామస్తుల నిరసన

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులకు సరిపడే ఉపాధ్యాయులు లేరని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామస్తులు గురువారం పాఠశాలకు తాళంవేసి ఎంఈఓ మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గతేడాది 120 మంది విద్యార్థులుండగా, ఈసారి 80 మంది విద్యార్థులు ఉన్నారని, ఉపాధ్యాయుల కొరత వల్లే విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని వాపోయారు. ఏడు తరగతులకు ముగ్గురు ఉపాధ్యాయులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా ఫలితం లేదన్నారు. తగినంత మంది ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని లేకపోతే గ్రామంలో పాఠశాల మూతపడే అవకాశం ఉందని హెచ్చరించారు. అనంతరం ఎంఈఓ మాధవరెడ్డి మాట్లాడారు. జిల్లా విద్యాధికారితో మాట్లాడి డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని వెంటనే నియమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారంలోగా మరో ఇద్దరిని నియమించేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదిలక్ష్మి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయమ్మ, భాస్కర్, నర్సమ్మ, పుల్లయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

లాభాలబాటలో మహ్మద్‌నగర్ సొసైటీ

- అర్హులందరికీ రూ. 2 లక్షలు రుణమాఫీ
- సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి


సభలో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మహ్మద్‌నగర్ పీఏసీఎస్ రూ.1.29 కోట్లతో లాభాలబాటలో ఉందని సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ముంద్రాయిగేట్‌వద్దగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వార్షిక నివేదిక మహాజనసభను ఆయన అధ్యక్షతన గురువార నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ 20 యేళ్ల నుంచి చైర్మన్‌గా రైతులకు సేవచేస్తూ సొసైటీ లాభాల నుంచి రూ.60లక్షలతో సొంత భవనం నిర్మించామన్నారు. సొసైటీ పరిధిలో 29 గ్రామాలు ఉండగా 3,604 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, అందులో 1,108 మందికి రూ.8.40 కోట్లు స్వల్పకాలిక, రూ.52 మందికి రూ.45.03 లక్షలు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చినట్లు వివరించారు. నష్టాలలో ఉన్న సొసైటీ ప్రస్తుతం రూ.1.29 కోట్లతో లాభాలలో ఉందని చెప్పారు.

రూ.2 లక్షలు రుణమాఫీకి తీర్మానం

అర్హులైన రైతులందరికీ రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని తీర్మానం చేశామని గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. సొసైటీలో రుణాలు పొంది రూ.2 లక్షల రుణమాఫీ కోసం 1,159 మంది రైతులు అర్హులు కాగా 774 మందికి రూ.8.65 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. 415 మందికి రూ.4.58 కోట్లు మాఫీ కావాల్సి ఉందని 30 మంది రైతులు అనర్హులని చెప్పారు. అలాగే సొసైటీకి గోదాం నిర్మాణం, ఎరువులు, రసాయనాలు స్ప్రే చేసేందు డ్రోన్ కొనుగోళ్లు, కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు, ఫెన్సింగ్ ఏర్పాటు, సొసైటీ సభ్యులు మరణిస్తే తక్షణ సహాయం రూ.4వేలు చెల్లింపు, పదో తరగతిలో మండల స్థాయి మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇచ్చేందుకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, డైరెక్టర్లు రాయగిరి, నర్సింహులు, రమేశ్‌గుప్త, మల్లేశం, పోచయ్య, రాములు, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డీసీసీబీ ఫీల్డ్ అధికారి శ్రీకాంత్, సీఈఓ దుర్గాగౌడ్, సుధాకర్, విష్ణు, కిషన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఇంటర్ కోర్సులపై కౌన్సెలింగ్

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటర్ కోర్సులపై చిన్నశంకరంపేట జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు కౌన్సెలింగ్ ఇచ్చారు. పదిలో మెరుగైన ఫలితాలు సాధిస్తేనే ఇంటర్‌లో కోర్సులకు అవకాశం లభించనుందన్నారు. జూనియర్ కళాశాలలో లభ్యమయ్యే ఒకేషనల్ కోర్సులతోపాటు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కంప్యూటర్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో జెడ్పీపాఠశాల హెచ్‌ఎం దీప్లా రాథోడ్, కళాశాల అధ్యాపకులు వేణుమాధవ్, సుభూఫ్, అనిత, లక్ష్మి, రజిత పాల్గొన్నారు.

◆ డిక్షనరీల అందజేత

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ రామచంద్ర సేవా సమితి మెదక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాజశేఖర్, బాగారెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, నాగభూషణం, ప్రసాద్ రెడ్డి, నరేశ్, స్వర్ణ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

◆ నార్సింగిలో 13,504 మంది ఓటర్లు

చిన్నశంకరంపేట(మెదక్): జిల్లాలోనే చిన్న మండలంగా గుర్తింపు పొందిన నార్సింగిలో 13,504 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీఓ ఆనంద్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతుతూ.. మండలంలోని 9 గ్రామ పంచాయతీలు, 5 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. 6,467 మంది పురుషులు, 7,037 మంది స్త్రీలు ఓటర్లుగా ఉన్నారని వివరించారు. ఓటరు జాబితాలను గ్రామ పంచాయతీల వద్ద ప్రదర్శనకు పెట్టినట్లు తెలిపారు.

◆ వృద్ధులకు పండ్లు పంపిణీ

నర్సాపూర్: పంచాయితీ కార్యదర్శుల పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం స్థానిక విజన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మధులత మాట్లాడుతూ.. తమ సిబ్బంది పుట్టిన రోజు వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

◆ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గజ్వేల్‌రూరల్: కేజీబీవీ, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లోని పాఠశాలు, పట్టణంలోని కేజీబీవీలో గురువారం పర్యటించి ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, విద్యాసాగర్ మాట్లాడారు. నాయకులు ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సీఎం కృషి

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి


చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): పేదల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చందాపూర్‌కు చెందిన మదునాల శశాంక్‌కు మంజూరైన రూ.2.50లక్షల సీఎం సహాయనిధి చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నానని చెప్పారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తుమని, ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సుప్రభాతరావు, జిల్లా నాయకులు విజయ్‌రెడ్డి, వెంగళరావు, విజయ్‌పాల్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, రాజాగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

హుస్నాబాద్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి, కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడారు. హన్మకొండ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది గంధం శివపై హన్మకొండ సీఐ, ట్రాఫిక్ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ విధులు బహిష్కరించామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాయక్, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, బాలకిషన్, రవీందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.